క్లుప్తంగా

హరీశ్‌రావుకు అండగా నిలుస్తాం



తీర్మానపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

నంగునూరు(సిద్దిపేట): జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దిన హరీశ్‌రావుకు వచ్చే ఎన్నికల్లో అండగా నిలుస్తామని జేపీ తండా, తిమ్మాయిపల్లి గ్రామస్తులు గురువారం బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంగౌడ్‌కు తీర్మానపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమ, శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, సారయ్య, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ లత, భిక్షపతినాయక్, మహిపాల్‌రెడ్డి, మల్లయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

యువత పాత్ర కీలకం

కోహెడ(హుస్నాబాద్): హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పొన్నం ప్రభాకర్‌గౌడ్ గెలుపు కోసం యువత కీలక పాత్ర పోషించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్ అన్నారు. గురువారం మండల యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మంద ధర్మయ్య, బాలకిషన్, జగన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆరీఫ్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట వెంకటరమణరెడ్డి, ఆనందం, శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలు సంయమనం పాటించాలి'

హుస్నాబాద్: కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పూర్తి స్థాయిలో కొలిక్కి రానందున సీపీఐ కార్యకర్తలు సంయమనం పాటించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ ఒక ప్రకటనలో కోరాడు. ఈనెల 4వ తేదీన సీపీఐ నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశం హుస్నాబాద్ పట్టణంలోని అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి హాజరై దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని కల్లెపెల్లిలో గురువారం మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ 2వ వార్డు సభ్యురాలు కల్పన, పలువురు నాయకులు పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, రత్నాకర్ రెడ్డి, ప్రభాకర్, నరేందర్‌రెడ్డి, పోచయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో కొనసాగాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీష్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 4వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ పార్టీ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్‌పై కేసు

కొముర‌వెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ అధికారులను మోసం చేసి రూ. 17 లక్షల 30 వేలు కాజేసిన చార్టెడ్ అకౌంటెంట్‌పై కేసు కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఎస్‌ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయంలో జరిగిన అభివృద్ధి పనుల జీఎస్టీ, ఐటీ పన్నులు చెల్లించేందుకు ఆలయం నుంచి రూ. 17 లక్షల 30 వేలను చెక్కు రూపంలో తీసుకున్న హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ ధనుంజయ్ పన్నులు చెల్లించకుండా ఆలయ అధికారులను మోసం చేశాడని ఆలయ ఈఓ బాలాజీ ఫిర్యాదు చేశారు. దీంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మార్గదర్శకాలు తప్పనిసరి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ బాధ్యతలను డీఆర్‌ఓ నాగరాజమ్మకు, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్‌ను నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో దుబ్బాక, హుస్నాబాద్ ఆర్‌ఓలు గరిమ అగ్రవాల్, బెన్ షాలం, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, ఏఆర్‌ఓ, తదితరులు పాల్గొన్నారు.

– సిద్దిపేటరూరల్

ఐఓసీ వద్ద 144 సెక్షన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ సతీష్

నామినేషన్ల పర్వం ప్రారంభం కానున్న నేపథ్యంలో హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయాన్ని గురువారం ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు సందర్శించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నేటి నుంచి 10వ తేదీ వరకు ఐఓసీ కార్యాలయ ఆవరణ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. అభ్యర్థితో పాటు మరో నలుగురు మాత్రమే నామినేషన్ వేయడానికి రావాలని సూచించారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఐ కిరణ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎస్సై మహేష్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

– హుస్నాబాద్

ప్రశాంతంగా ఎన్నికలు



అక్కన్నపేట: గండిపల్లిలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ పేర్కొన్నారు. గురువారం అక్కన్నపేట మండలం గండిపల్లిలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. అలాగే కోహెడ మండలంలోని నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, తంగళ్లపల్లి, శనిగరంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ కిరణ్, ఎస్‌ఐ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు సూరంపల్లిలో గజ్వేల్ ఏసీపీ రమేష్ కవాతు నిర్వహించారు. దుబ్బాక మండలంలోని పద్మశాలిగడ్డ, సర్లెంగడ్డ, బల్వంతాపూర్ గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

– అక్కన్నపేట/కోహెడరూరల్/దౌల్తాబాద్/ దుబ్బాకరూరల్

త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు

● డీఆర్డీఓ జయదేవ్ ఆర్య



చౌదర్‌పల్లిలో ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీస్తున్న డీఆర్డీఓ జయదేవ్ ఆర్య

దుబ్బాకటౌన్: కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య ఆదేశించారు. గురువారం మండలంలోని చౌదర్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు మండలంలో 22 కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు తెలిపారు. మిగితావి సైతం రెండు రోజుల్లో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ రవీందర్, ఎంపీడీఓ భాస్కరశర్మ, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఏపీఎం దాకయ్య, సీసీ నర్సింహులు, ఏపీఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏఈఓ రేణుక తదితరులు ఉన్నారు.

దళారులకు విక్రయించొద్దు

హుస్నాబాద్‌రూరల్: రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలని ఏపీఎం శ్రీనివాస్ సూచించారు. గురువారం పోతారం(ఎస్)లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ విజయ్ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్

దుబ్బాకటౌన్/హుస్నాబాద్: నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అదనపు కలెక్టర్, దుబ్బాక ఆర్‌ఓ గరీమ అగ్రవాల్ అన్నారు. గురువారం పట్టణంలోని ఐఓసీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. నేటి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. నామినేషన్ల సందర్భంగా కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్వోలు వెంకట్‌రెడ్డి, జయంత్, సుజాత, పోలీస్ నోడల్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బెన్ షాలోమ్ మాట్లాడుతూ.. 10వ తేదీ వరకు నామినేషన్లను రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు తెలిపారు.

హెలీప్యాడ్‌కు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ తదితరులు

నంగునూరు(సిద్దిపేట): ఈనెల 9న కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసేందుకు సీఎం కేసీఆర్ వస్తుండడంతో గురువారం ఎస్‌ఐ మోహన్‌రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి హెలీప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమిలో హెలికాప్టర్ దిగేందుకు అనువుగా ఉండడంతో భూమిని చదును చేయించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ఈఆలయం సెంటిమెంట్ కావడంతో పూజలు చేసేందుకు వస్తారని తెలిపారు.

క్రైం కార్నర్

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

చేర్యాల(సిద్దిపేట): తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడి 21 తులాల బంగారు, 65 తులాల వెండి ఆభరణాలు, రూ.45 వేల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన పట్టణ కేంద్రంలో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణ కేంద్రానికి చెందిన యంసాని రవీందర్ కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 25వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. పలు శుభ కార్యాలు ముగించుకుని బుధవారం అర్ధరాత్రి చేర్యాలకు చేరుకున్నారు. ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉండగా.. వెంటనే ఇంట్లోకి వెళ్లి చూశారు. వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. చోరీ జరిగినట్లు గుర్తించిన రవీందర్ వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమిచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

దుబ్బాక: చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం పట్టణంలో జరిగింది. దుబ్బాక ఎస్సై గంగరాజు కథనం ప్రకారం.. దుబ్బాక పట్టణానికి చెందిన కొట్టె శ్యాంసుందర్(35) కారు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో గత నెల 17వ తేదీన రాత్రి వాకింగ్‌కు వెళ్తున్నానని చెప్పి బిల్డింగ్ పైకి వెళ్లాడు. మెట్లు దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వంటిమామిడి ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. శ్యాంసుందర్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

గొడవపడి.. తనువు చాలించి

● వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య



భాస్కర్ (ఫైల్)

దౌల్తాబాద్(దుబ్బాక): ద్విచక్ర వాహన విషయమై తండ్రితో గొడవపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటన బుధవారం రాత్రి ఇందుప్రియాల్‌లో జరిగింది. ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాయపోల్ భాస్కర్‌కు 17 ఏళ్ల క్రితం లింగవ్వతో వివాహం జరిగింది. వీరికి కొడుకు, కూతురు ఉన్నారు. గ్రామంలోనే భాస్కర్ తల్లిదండ్రులు నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి మద్యం తాగి తండ్రి రాములు ఇంటికి వచ్చాడు. బండి అడిగితే ఎందుకు ఇవ్వలేదు.. తలుపులు తీయాలని అరిచాడు. భయపడిన తండ్రి తలుపులు తీయకపోవడంతో బయట ఉన్న ద్విచక్ర వాహనానికి నిప్పుపెట్టాడు. ఈవిషయంపై బుధవారం తండ్రి రాములు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మనస్తాపానికి గురై బుధవారం రాత్రి గ్రామ శివారులో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

శేరిపల్లి బందారంలో..



యాదగిరి(ఫైల్)

డబ్బుల విషయమై భార్యాభర్తల మధ్య జరిగిన గొడవతో మనస్తాపానికి గురై భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘంటన శేరిపల్లి బందారంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మందపురం యాదగిరి, ప్రమీల దంపతులకు 20 ఏళ్ల కిత్రం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొద్దిరోజులుగా యాదగిరి మద్యానికి బానిసయ్యాడు. 4 నెలల క్రితం కొత్తపల్లి ఎల్లం వద్ద ప్రమీల అవసరం కోసం రూ. 40 వేలు అప్పు తీసుకొచ్చింది. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు ఏదైనా పనిచేద్దామని భర్త యాదగిరిని కోరింది. దీంతో భార్యతో గొడవపడగా ఆమె గ్రామంలోనే ఉన్న మరిది రమేష్ ఇంటికి వెళ్లింది. ఉదయం వారి చిన్నకొడుకు అజయ్ ఇంటికి వచ్చి చూడగా యాదగిరి ఉరేసుకొని ఉన్నాడు. వెంటనే తల్లికి తెలపగా వచ్చి చూసేసరికి మృతిచెంది ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యాదవులను మోసం చేయడం సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

సిద్దిపేటఅర్బన్: గొర్రెల యూనిట్ల కోసం డీడీ కట్టించుకొని ఏడాదిన్నరగా కాలయాపన చేస్తూ యాదవులను ప్రభుత్వం మోసం చేయడం సరికాదని యాదవ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 12 వేల మందికిపైగా డీడీలు కట్టించుకొని గొర్రెల పంపిణీ ఎందుకు చేయలేదో యాదవులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలో అన్ని కుల సంఘాల మాదిరిగా గొల్ల కురుమలకు సైతం ఏసీ కన్వెన్షన్ హాల్ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో కుమారస్వామి, మీసం మహేందర్‌యాదవ్, జయంత్, రాజు, కనకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో కష్టాలు దూరం



ప్రచారం నిర్వహిస్తున్న గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి

కొండపాక(గజ్వేల్): కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు దూరం అవుతాయని ఆపార్టీ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మండలంలోని బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, రాంపల్లి, మర్పడ్గ, ఖమ్మంపల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో బీఆర్‌ఎస్‌లో వణుకు మొదలైందన్నారు. తండ్రి గెలుపు కోరుతూ కూతురు ఆంక్షారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడెపు లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దుబ్బాక ప్రగతి



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలపరిధిలోని అల్మాజీపూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీపూర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా తనను ఎన్నుకుంటే ఐదేళ్లల్లో దుబ్బాకను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లన్నగారి భిక్షపతి, ఎల్ముల దేవరాజు, భాను, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): ప్రతిపక్షాల మాటలు నమ్మి పరేషాన్ కావొద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మంగోల్‌లో సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి కేసీఆర్ గెలుపు కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లన్నసాగర్‌కు తలాపున ఉన్న మంగోల్ భవిష్యత్‌లో పర్యాటక ప్రాంతం అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హరితారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ పిస్క అమరేందర్,సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

'ధరణిని మార్చాలంటే ప్రభుత్వాన్ని మార్చాలి'

హుస్నాబాద్: ధరణిని మార్చాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజా మిత్ర ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. హైకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ధరణి, రెవెన్యూ వ్యవస్థ నడుస్తుందన్నారు. ధరణిని అడ్డుపెట్టుకొని రెవెన్యూ అధికారులు కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. సమావేశంలో టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, న్యాయవాదులు బొయినిపల్లె రాంచంద్రం, రామ్మూర్తి, రాజశేఖర్, కౌన్సిలర్ చిత్తారి పద్మ, నాయకులు పాల్గొన్నారు.

అపరిచితులతో జాగ్రత్త

గజ్వేల్‌రూరల్: అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఎస్‌ఐ శంకర్ సూచించారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుగుణాకర్, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్లేట్ల పంపిణీ**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని అంతక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న దాదాపు 140 మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **నృసింహుడికి పూజలు**

వర్గల్(గజ్వేల్): సీఎం కేసీఆర్ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు గురువారం నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి పూజలు నిర్వహించారు.

◆ **పోలింగ్‌స్టేషన్ల పరిశీలన**

బెజ్జంకి(సిద్దిపేట): ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ కోసం మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్లను గురువారం బెజ్జంకి తహసీల్దార్ శ్యాం పరిశీలించారు.

◆ **నూతన కమిటీ**

బెజ్జంకి(సిద్దిపేట): మండల కేంద్రంలోని శివసేన యూత్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షులుగా హరిప్రకాష్, రాకేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

◆ **మద్యం నిల్వలపై సమాచారం ఇవ్వండి**

హుస్నాబాద్: హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి, నంగునూరు మండలాల్లో అక్రమ మద్యం నిల్వలు, డంపింగ్ చేయడం, ఇతర ప్రాంతాలకు చేరవేసే సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు తెలియజేయాలని ఎక్సైజ్ సీఐ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

◆ **యుగ తులసి పార్టీ నుంచి పోటీ**

సిద్దిపేటకమాన్: తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక, ఉద్యమకారుల ఐక్యవేదిక, యుగ తులసి పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్, కామారెడ్డిలో భారీగా నామినేషన్లు వేయనున్నట్లు రాష్ట్ర ఐక్యవేదిక సభ్యుడు రఘురాంరెడ్డి, కమలాకర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు.

◆ **తనకు న్యాయం జరగలేదు**

సిద్దిపేటకమాన్: తెలంగాణ ఉద్యమ సమయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ జై తెలంగాణ అంటూ నినదించిన తనకు ఎలాంటి న్యాయం జరగలేదని శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో జై తెలంగాణ అన్నందుకు అప్పటి ప్రభుత్వం తనకు రావాల్సిన ఇంక్రిమెంట్లు ఆపిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీలో చేరినట్లు తెలిపారు.

◆ **రోడ్డు విస్తరణపై ఆందోళన**

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులు ఇష్టారీతిగా జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చేశారు. పనులు నిలిపివేయాలని గురువారం నిరసన తెలిపారు. ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, కిరాణవర్తక సంఘ అధ్యక్షుడు శేరి బాల్ నారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు ఐత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

◆ **మురుగు నీటి తరలింపునకు చర్యలు**

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని 4వ వార్డు పరిధిలో మురుగు నీరు ఒకచోట చేరి సమీప నివాసాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి మురుగు నీటిని తరలించేందుకు జేసీబీ సహాయంతో కాల్వ తవ్వించాడు.

◆ **అధికారులకు వినతి**

సిద్దిపేటజోన్: బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పోలీసులు బైండోవర్ పేరిట నోటీసులు ఇస్తున్నారని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు కేసులు నమోదు చేయడం సహజమని, ఇప్పుడు ఎన్నికల సమయంలో వాటిని సాకుగా చూపుతూ పోలీసులు బైండోవర్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.

◆ **మెజార్టీ లక్ష్యం**

సిద్దిపేటజోన్: సిద్దిపేట అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకు రికార్డుస్థాయిలో మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. గురువారం 24వ వార్డులో నాయకులతో మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్లు లక్ష్మణ్, యోగి, అరవింద్, జిల్లా సివిల్ సప్లై సభ్యులు వెంకటేష్, వార్డు ఇంచార్జ్ రామచంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.